## మల్లంపల్లి నుంచి జిల్లా కేంద్రానికి బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ


3లో

## ఎంజీఎం నర్సింగ్ ఆఫీసర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి: సీఐటీయూ


3లో


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 249 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 03 సెప్టెంబర్ 2026


## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

- పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు
- రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా..?
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ
- మీడియా ముందు సంచల వ్యాఖ్యలు


2లో

## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో

# ప్రారంభించండి

### - కేంద్ర రోణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు మిగతా2లో...



## తెలంగాణ విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయండి


### - కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని మిగతా2లో...

## నేపాల్‌లో వరద బీభత్సం..

### 1,127 చేరిన మృతుల సంఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** హిమాలయ దేశం నేపాల్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కు చేరినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. వారం రోజులైనా వేలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు గాలింపు, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. చిత్వాన్‌లో మిగతా2లో...



## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

### - ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం


2లో

## వైఎస్ వర్ధంతి సందర్భంగా

# నివాళులు

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్



**అమరావతి, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకు న్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. మిగతా2లో...




## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా మిగతా2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- ఎటు చూసినా విధ్వంసం, వికృతం
- జలద్రోహం చేస్తున్న జలగల పాలన
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు
- వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు
- రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే
- కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్


2లో

## తెలంగాణ చరిత్రను

# తుడిచేస్తున్నారు..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!
- సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట మిగతా2లో...

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

- రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు
- అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెలుతున్నాం
- వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ౹÷శివ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్ధత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెం డర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్‌జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్‌-ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్‌ఏ నోరు తెరువదు. జీఆర్‌ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు.

# నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది.

ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు.

సాధ్యమై నంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు.

ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు.

కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు.

అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్‌గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండా ను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపి వేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శిం చిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# నేపాల్‌లో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

348, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా వందలాది మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సాయం అందిస్తున్నారు

# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):**అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వర్ధంతి సందర్బంగా నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి.వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

## • బిఆర్ఎస్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్దాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

# వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే**

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమానికి



అనేక చారిత్రాత్మక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. వైఎస్సార్ మరణించినప్పటికీ ఆయన ప్రజా సంక్షేమంపై చూపిన నిబద్ధత, సేవా దృక్పథం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.



పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, సామాజిక న్యాయం, మెరుగైన జీవన ప్రమాణాల సాధనకు కృషి చేయడమే వైఎస్సార్‌కు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

# ఎంజీఎం నర్సింగ్ ఆఫీసర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి: సీఐటీయూ



**వరంగల్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ పీరియడ్ డిక్లరేషన్ ప్రక్రియలను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (CITU) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాదగిరి (యాద) నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు (DHS) డాక్టర్ బి. రవీందర్ నాయక్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యాద నాయక్ మాట్లాడుతూ...2024 ఫిబ్రవరిలో విధుల్లో చేరిన 125 మంది నర్సింగ్ ఆఫీసర్లకు 2026 ఫిబ్రవరి నాటికే రెండేళ్ల ప్రొబేషన్ కాలం పూర్తయ్యిందని తెలిపారు. ప్రొబేషన్ పూర్తయి 7 నెలలు గడుస్తున్నా రెగ్యులరైజ్ చేయకపోవడంతో వారికి రావాల్సిన ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవులు, ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై స్పందించిన డీహెచ్ రవీందర్ నాయక్ సమస్యను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సుధాకర్, నర్సింగ్ ఆఫీసర్స్ ప్రతినిధులు ఎం. అనిల్ కుమార్, డి. శ్రీహరి, స్వప్న, వాణి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# జేడి మల్లంపల్లిలో అత్యంత వైభవంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ**

**భారీ కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబరాలు జరిపిన అభిమానులు**

**మల్లంపల్లి మండల కేంద్రంలో హోరెత్తిన 'పవర్ స్టార్' నినాదాలు**

**మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ అభిమానులు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని మల్లంపల్లి పరిసర ప్రాంతాలకు



చెందిన అభిమానులంతా ఒకచోటికి చేరి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల జైకారాల మధ్య భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పటాకులు కాల్చి, నినాదాలతో మల్లంపల్లి వీధులను హోరెత్తించారు. సినీ రంగంలో పవర్ స్టార్‌గా కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి నిస్వార్థ సేవలతో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన పవన్ కళ్యాణ్ ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభిమానులు కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరితపించే పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు మహమ్మద్ ఖలీల్, మురహరి విజయకాంత్, అశోక్, సంతోష్, కోయిల నవీన్‌లతో పాటు పలువురు స్థానిక అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్లంపల్లి నుంచి జిల్లా కేంద్రానికి బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ





**మల్లంపల్లి సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మల్లంపల్లి నుంచి జిల్లా కేంద్రానికి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మల్లంపల్లి మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్‌లపై తరలివచ్చారు. బీఆర్ఎస్ జెండాలు చేతబూని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మల్లంపల్లి నుంచి జిల్లా కేంద్రం వరకు ర్యాలీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ ర్యాలీ నిర్వహించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. రైతులకు సంబంధించిన సమస్యలు, రైతు భరోసా, రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఇచ్చిన హామీలు తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే ఈ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా సేవలే సమాజానికి నిజమైన బలం

**మానసిక దివ్యాంగులతో ఆప్యాయంగా ముచ్చటించి పండ్ల పంపిణీ**

**వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ**

**హనుమకొండ ప్రతినిధి,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో ఆదరణ అవసరమైన మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ పిలుపునిచ్చారు. బుధవారం కాశీబుగ్గలోని మిషనరీస్ ఆఫ్ చారిటీని సందర్శించిన ఆమె అక్కడి సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, దివ్యాంగులతో ఆప్యాయంగా గడిపారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న మానసిక దివ్యాంగులను కలిసి



వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లను పంపిణీ చేసి, కొంత సమయం వారితో గడిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ మాట్లాడుతూ.. సమాజంలో అండదండలు అవసరమైన మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ కరుణ, ప్రేమ, మానవతా భావంతో వ్యవహరించాలని సూచించారు. మిషనరీస్ ఆఫ్ చారిటీ ద్వారా దివ్యాంగులకు అందుతున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మానసిక వైకల్యంతో ఉన్న వ్యక్తులకు ఓర్పు,



సహనం, ప్రేమతో సేవలందిస్తున్న సిస్టర్స్ అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి నిస్వార్థ సేవా స్ఫూర్తి అనేక మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దివ్యాంగుల తో గడపడం ఆనందాన్ని కలిగించిందని, వారి జీవితాల్లో ఆరోగ్యం, ప్రశాంతత నెలకొనాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిస్టర్స్‌కు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. శ్రీనివాసరావు, మిషనరీస్ ఆఫ్ చారిటీ సిస్టర్ ఎల్వీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్ గ్రామానికి స్మశాన వాటిక భూమి కేటాయింపు

**ములుగు/సెప్టెంబర్ 02( పి సి డబ్ల్యూ న్యూస్ ):** ములుగు మండలం జంగాలపల్లి (క్రాస్ రోడ్) గ్రామానికి స్మశాన వాటిక భూమి కేటాయిస్తున్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు భూ పరిశీలన చేశారు. క్రాస్ రోడ్ గ్రామ ప్రజలు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతుండగా స్థానిక నాయకులు. మాజీ పిఎసిఎస్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. కోనూరు అశోక్ గౌడ్ మరియు జంగాలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కర్నే రతన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సీతక్క వద్ద గ్రామ అభివృద్ధి పై మంత్రికి విన్నవించుకోగా సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణమే అధికారులకు ఆదేశిస్తూ స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి ఇవ్వాలని చెప్పారు. స్మశాన వాటిక భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన రెవెన్యూ అధికారులు 30 గుంటల భూమిని కేటాయించుతున్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు. ఈ భూమిలో స్మశాన వాటిక నిర్మించేందుకు సుమారు 15 లక్షలు మంత్రి నిధుల నుండి ఇస్తున్నట్లు సీతక్క చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూరం చేరాలు వార్డు సభ్యులు. నాగపురి విజయ హరినాథ్. నాగపురి ఆనంద్. మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు నెంబర్. జక్కుల రవి మాజీ నీటి సంఘం చైర్మన్ భీమ గాని బిక్షపతి భీమా గాని రాజమౌళి గౌడ్. తదితరులు పాల్గొన్నారు.



# బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ కోసం మెగా హెల్త్ క్యాంప్.

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్2(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేసే వారి కోసం వాసుదేవ హాస్పిటల్, వే హోమియోకేర్, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137A సంయుక్త ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో పలువురు మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 మందికి పైగా బ్లడ్ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అధికశాతం మందిలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండగా, కొందరిలో స్వల్పంగా షుగర్ స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వారికి క్రమం




తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని వైద్యులు సూచించారు. డాక్టర్ శ్రీనివాస ఎలగందుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీపీ, బ్లడ్ షుగర్, థైరాయిడ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకుని BMI సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని అన్నారు. శిబిరంలో వాసుదేవ హాస్పిటల్ వైద్య బృందానికి చెందిన డాక్టర్ సౌమ్య ఎలగందుల, డాక్టర్ సాయి మేఘనా, డాక్టర్ ప్రీతమ్, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సునీల్ పాల్గొని వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137ఎ తరపున డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్ పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది కూడా శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ నగరపాలక సంస్థ 5వ డివిజన్‌లో 10 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డును నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, స్థానిక కార్పొరేటర్ గాదె రూప శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించడం జరిగింది .ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.ఎ.పి. పి . చంద్ర, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా 56వ డివిజన్‌లో అన్నదాన కార్యక్రమం..



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని 56వ డివిజన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అభిమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సురేష్, 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాగిరి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇట్టి కార్యక్రమానికి డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, పేద ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని సూచించారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని ప్రజలకు అన్నదానం చేయడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని నల్ల సురేష్, జాగిరి సాగర్ తెలిపారు. ప్రజా సేవే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్ పాడిశెట్టి భూమన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు రేగొండ సందీప్, మార్కరాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆమీర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫర్హాద్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పునరుద్ధరించిన మద్దివార్లు గోశాల ప్రారంభం: జీవీవైఏ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02(పి సి డబ్ల్యూ న్యూస్):**గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ (జీవీవైఏ) ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శివాలయం మద్దివార్లు (మంచిదేవుని) ఆలయ గోశాల పునరుద్ధరణ పనులు పూర్తిచేసి, నూతన వసతులతో పునఃప్రారంభించారు. గోవుల సంక్షేమం, మెరుగైన సంరక్షణే ధ్యేయంగా జీవీవైఏ చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా నూతన ఫ్లోరింగ్‌తో పాటు పటిష్టమైన ఇనుప నిర్మాణాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జేసీఐ ఇండియా మాజీ జాతీయ అధ్యక్షుడు శిరీష్ దండూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శివాలయం శ్రీ మద్దివార్లు గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు చిరికల్లి గోపాల్ గురుస్వామి, వాసవి గోగ్రాస స్వస్థ సహాయ నిధి ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ పోకాల నరేశ్వర్ రావు, జీవీవైఏ మాజీ అధ్యక్షుడు వివేక్ యాస్కీ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. గోసంరక్షణ, సేవా కార్యక్రమాల్లో యువత మరింత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జీవీవైఏ చేపట్టిన గోసేవా కార్యక్రమాలను వారు ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, శివ-హనుమాన్ పూజలు, సంప్రదాయబద్ధంగా గోపూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. జీవీవైఏ అధ్యక్షుడు కార్తీక్ కుమార్ పెద్ది మాట్లాడుతూ సమాజ సేవలో గోసేవ అత్యంత ముఖ్యమైన భాగమని, భవిష్యత్తులోనూ గోవుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రాజెక్టు విజయవంతానికి కృషి చేసిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీవైఏ ప్రధాన కార్యదర్శి త్రినాథ్ యెడవల్లి, కోశాధికారి ప్రవీణ్ తల్లాడ, ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు వినయ్ కుమార్ గుగ్గిళ్ల, చైతన్య కుమార్ వంకాయల, వెంకటేష్ పొలా, సాయిరాం పుప్పల, కేశవరాజు మురారిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు కరీంనగర్ నగరంలోని ముస్లిం షాదీఖానాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మరియు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ముహమ్మద్ తాజుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ, డీఆర్ఓ మరియు ఇంచార్జ్ జిల్లా మైనార్టీ శాఖ అధికారి పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా పేద ముస్లిం మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవకాశం కలుగుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు

# కాంగ్రెస్ శ్రేణులు ప్రజా సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ములుగు, మల్లంపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క




**ములుగు, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం ములుగు, మల్లంపల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు, మల్లంపల్లి మండలాల్లో ప్రజా ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో రహదారుల నిర్మాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. గత పాలకులు పదేళ్లలో చేయలేని అభివృద్ధిని ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల స్పందన ఉందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగంటి రవీందర్‌ను మంత్రి సీతక్క శాలువాతో సన్మానించి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్కా సత్తిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి రామకృష్ణారెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రవిబాబు, డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టిరెడ్డి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాగితోజు దేవేంద్రచారి, మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూల గణేష్‌రెడ్డి, కక్కర్ల సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్య, మల్లంపల్లి సర్పంచ్ లాద శ్యామ్‌రావు, ఉప సర్పంచ్ అంకం సురేష్, వనమ శీను, 9వ వార్డు సభ్యుడు కొంగరి నరేందర్, 4వ వార్డు సభ్యుడు జింక వేణు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో ఘనంగా వై.ఎస్.ఆర్ వర్ధంతి

### సంక్షేమానికి చిరునామా వై.ఎస్.ఆర్ - ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం

### రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్న వై.ఎస్.ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### మహానేత వై.ఎస్.ఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం హాజరై, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్, గడ్డం విలాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులతో కలిసి వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచారని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి ప్రతి రంగంలోనూ చెరగని ముద్ర వేశారన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, 108, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఆయన హయాంలోనే ప్రవేశపెట్టారని, దేశంలో సంక్షేమం అంటే గుర్తుకొచ్చే ఏకైక పేరు వై.ఎస్.ఆర్ అని కొనియాడారు.

ముఖ్యంగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో వై.ఎస్.ఆర్ పాత్ర మరువలేనిదని, ఆనాడు ఆయన నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల వల్లే నేడు జిల్లాలో వ్యవసాయం సుభిక్షంగా ఉందని, శాతవాహన యూనివర్సిటీ తో పాటు కొండగట్టు, మంథనిలో జెఎన్టియు , కోరుట్లలో వెటర్నరీ యూనివర్సిటీ వంటివి ఆయన హయాంలోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. 2009లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడం చాలా బాధాకరమని, వై.ఎస్.ఆర్ ఆశయం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఉండేదని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆ ఆశయాన్ని నెరవేర్చి ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, బానోతు శ్రావణ్ నాయక్, వరాల నర్సింగం, పర్వత మల్లేశం, అన్నమనేని నర్సింగారావు, వెన్న రజిత రెడ్డి, అహమ్మద్ అలీ, విక్టర్, వంగల విద్యాసాగర్, కుంభాల రాజకుమార్, మాదాసు శ్రీనివాస్, గంగుల దిలీప్, మూల కృష్ణారెడ్డి, కర్రె పావని, ఫజల్, హాజీ, వసీం,ఇమ్రాన్ గని, సుంకే రాజు, దాసరి సందీప్, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, మల్లారెడ్డి, ఫహద్, స్వప్న శ్రీ, మాలోతు మహాలక్ష్మి, పెంట శేఖర్, రాచర్ల పద్మ, సిరిపురం నాగప్రసాద్, సత్తినేని శ్రీకాంత్, మల్లారెడ్డి, కాశి పాక రాకేష్, శిల్పా, కూస రవీందర్, సుంకరి గణపతి, సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.


## బీసీ హాస్టల్‌లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

### మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక..!

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్..

### శిథిలావస్థలో వాష్‌రూమ్‌లు, మూత్రశాలలపై పై అధికారులకు నివేదిక






**కల్లూరు, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్‌ను ఎంపీడీవో చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం తప్పనిసరిగా అందించాలని హాస్టల్ వార్డెన్‌ను ఎంపీడీవో ఆదేశించారు. ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తెలుసుకునేందుకు ఎంపీడీవో చంద్రశేఖర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



అనంతరం స్టోర్‌రూమ్, వంటగది తదితర ప్రాంతాలను పరిశీలించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. హాస్టల్‌లోని వాష్‌రూమ్‌లు, మూత్రశాలలు శిథిలావస్థకు చేరుకోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

# తల్లాడలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

### 420 హామీలకు ప్రతీకగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ

### మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య








**తల్లాడ, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.నారాయణపురం నుంచి తల్లాడ రింగ్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలకు ప్రతీకగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని ప్రజలకు మాట ఇచ్చిందని, కానీ 1000 రోజులు పూర్తయినా ఆ హామీల్లో అనేకం అమలుకు నోచుకోలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఉద్యోగులకు పీఆర్సీ విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో రైతులు, ఉద్యోగులు, మహిళలు, దివ్యాంగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం హామీ ఏమైందని సండ్ర ప్రశ్నించారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచామని, రైతుల సమస్యలను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని పేర్కొన్నారు. సాగునీటి విషయంలోనూ తల్లాడ ప్రాంత రైతుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని సండ్ర ఆరోపించారు. కల్లూరు, వేంసూరు ప్రాంతాలకు నీరు వస్తున్నప్పుడు తల్లాడకు ఎందుకు సాగునీరు అందడం లేదని ప్రశ్నించారు. తల్లాడ ప్రాంత రైతులకు వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని సండ్ర వెంకట వీరయ్య హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## కల్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

### - సెప్టెంబర్ 6న పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహణ

**కల్లూరు, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం కల్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కల్లూరు, పెనుబల్లి, తల్లాడతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7.30 గంటల నుంచి పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కల్లూరులో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. మనిషి శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కన్ను ఒకటని, ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. కంటి ఆపరేషన్‌కు సిద్ధపడే వారికి ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని, రోగితో పాటు సహాయకుడు ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆపరేషన్‌కు సిద్ధమయ్యే వారు తలస్నానం చేసి, శుభ్రమైన ఉతికిన దుస్తులు ధరించి రావాలని సూచించారు. ఆపరేషన్‌కు సిద్ధపడిన వారికి భోజన వసతి, అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తప్పనిసరిగా తీసుకురావాల్సినవి శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పాత వైద్య నివేదికలు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని నిర్వాహకులు కోరారు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్2026పై సబ్‌కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

### అనామలీస్, నో మ్యాపింగ్ కేసులపై సమగ్ర విచారణ

### నిబంధనల ప్రకారమే అర్హులైన ఓటర్ల కేసుల పరిష్కారం: సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్





**సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గంలో 2026 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి కొనసాగుతున్న విచారణలను కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వేంసూరు మండలంతో పాటు సత్తుపల్లి నియోజకవర్గంలోని సంబంధిత పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. విచారణకు హాజరైన ఓటర్ల వివరాలు, బీఎల్‌వోలు నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనామలీస్, నో మ్యాపింగ్ కేసుల్లో ఓటర్ల నివాస స్థితి, కుటుంబ వివరాలు, గత ఎన్నికల ఓటరు జాబితాలతో మ్యాపింగ్, అందుబాటులో ఉన్న ఆధారాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అర్హత కలిగిన కేసులను ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించాలని సబ్ కలెక్టర్ సూచించారు. అవసరమైన ఆధారాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనామలీస్, నో మ్యాపింగ్ కేసుల పరిష్కారంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్‌వోలు సమన్వయంతో పనిచేసి పెండింగ్ కేసులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల జాబితాల స్వచ్ఛత, పారదర్శకతను కాపాడుతూ అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్నికల హక్కు కల్పించేలా ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## సత్తుపల్లి డిపో రాఖీ పండుగ ఆదాయం రెండు కోట్లు

### - సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :రాఖీ పర్వదిన సందర్భంగా సత్తుపల్లి డిపో ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు 2 కోట్ల 1 లక్ష 30 వేల 786 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు షెడ్యూల్ బస్సులతో పాటు అదనపు బస్సులను కూడా నడిపి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి వారి గమ్య స్థానాలకు చేరవేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 3,08,183 కిలోమీటర్లు బస్సులు తిరగగా 65.32 ఈపీకే,100 ఓ ఆర్ వచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతిరోజు ప్రయాణికుల రద్దీ కనుగుణంగా అదనపు బస్సులు నడపడం వలన అధిక ఆదాయం సమకూరినట్లు ఆయన వివరించారు. రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్ సూచనలతో ప్రతిరోజు తిరిగే వాహనాలకు అదనంగా వాహనాలు నడపడం జరిగింది అని అన్నారు. అదనపు కిలోమీటర్లు మరియు అదనపు బస్సులు నడపడానికి సహకరించిన సత్తుపల్లి టీం సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గత సంవత్సరం రాఖీ తో పోలిస్తే ఈ రాఖీ పౌర్ణమి కి అదనంగా 10 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తోపాటు అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి పాల్గొన్నారు.

## పశు గణన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెర్టిలిటీ క్యాంపు: గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ



**తల్లాడ, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో గొల్లగూడెం గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్యశాల నందు ఖమ్మం జిల్లా పశు గణన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేర్టిలిటీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు ముఖ్య ఉదేశ్యం పశువుల ఆరోగ్యం, పునరుత్పత్తి సామర్థ్యం పెంపు రైతులకు అవసరమైన పశు వైద్యసేవలు కల్పించడంపై రైతులకు అవగాహన కలిపించడం జరిగింది. రైతులు అధిక సంఖ్య లో వచ్చి తమ పశువులకు పెర్టిలిటీ పరీక్షలు చేపించుకుని వెళ్లడం జరిగింది . ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ, వైస్ సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి, డాక్టర్ వి.యస్ రాజు, వెటర్నరి ఆఫీసర్ టి. నాగరాజు, గోపాలమిత్ర సూపర్ వైజర్ ఆళ్ల శివకృష్ణ గోపాల మిత్రలు గుండ్ల రమేష్, టి.వెంకటేశ్వర్లు, డి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలన.. హామీల అమలు ఏదీ?









### కాంగ్రెస్ వైఫల్యాలపై పరకాలలో బీఆర్ఎస్ నిరసన

### చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.. బస్టాండ్ వద్ద ధర్నా


**పరకాల, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాలలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు లక్షల ఉద్యోగాల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లపై హామీ ఇచ్చినప్పటికీ.. 1000 రోజులు గడిచినా అనేక హామీలు నెరవేరలేదని ఆరోపించారు.రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

**మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్**

**వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**




**కల్లూరు, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం గ్రామంలో ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కల్లూరు ప్రధాన సెంటర్ నందు సీనియర్ నాయకులు కర్ణాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరంకౌన్సిలర్లు జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, బీరెల్లి మాధవ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు.రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చేశారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. నిరుపేదలకు గృహాల కల్పన, రైతు కుటుంబాలకు చేయూత, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి రంగానికి ప్రాధాన్యం ఇచ్చి అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.మహానేతగా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి పరిష్కారానికి కృషి చేశారని మోహన్ నాయక్ పేర్కొన్నారు. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్విరెడ్డి, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యం బాబు, బైర్ల కాంతారావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, శీలం కృష్ణారెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండూరు కిరణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస శ్రీకాంత్, గుండ్ల పుల్లారావు, ఆలకుంట నరసింహారావు, నోటి కృష్ణారెడ్డి, కుంచాల గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీసర్వేలో లోపాలకు తావివ్వొద్దు

- బెతుపల్లిలో రీసర్వే ప్రక్రియపై సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష
- సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం




**సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి మండలం బెతుపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియపై సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.సమావేశంలో రీసర్వేకు సంబంధించిన విశ్లేషణ నివేదిక, డేటా ఎంట్రీ పురోగతి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే పనులు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సర్వే నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక లోపాలు, డేటాలో కనిపిస్తున్న వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించారు.రీసర్వేకు సంబంధించిన ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా రీసర్వే పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలతో సామాన్యుడి జీవనం భారం

**నిత్యావసరాల ధరలు తగ్గించాలని**

**ఖమ్మంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీ.వై. పుల్లయ్య డిమాండ్**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఒకవైపు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. మరోవైపు విద్యుత్ చార్జీలు, వైద్య ఖర్చులు.. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీ.వై. పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఆర్థిక భారాలతో సతమతమవుతున్న ప్రజలపై మరిన్ని ధరల భారాలు మోపడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు.నిత్యావసర సరుకుల పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్డులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సీ.వై. పుల్లయ్య మాట్లాడుతూ... ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన మందులు, వైద్య చికిత్సల ఖర్చులు, విద్యుత్ చార్జీలు, దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ బడ్జెట్‌లు తలకిందులవుతున్నాయని పేర్కొన్నారు.“రోజువారీ కూలీతో కుటుంబాన్ని పోషించే పేదవాడి పరిస్థితి ఏమిటి..? నెల జీతంతో ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు చూసుకునే మధ్యతరగతి కుటుంబాల గోడు ఎవరు వింటారు..?” అని ప్రశ్నించారు. వంటింట్లో పెరిగిన ధరల మంట, సామాన్యుడి గుండెల్లో ఆర్థిక ఆందోళనగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలపై పన్నులు, ధరల భారాలు మోపుతూ కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పక్కనపెట్టి ప్రజలపై అదనపు భారాలు వేయడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.అంబానీ, అదానీ వంటి పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల పరిరక్షణకే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీసే విధంగా పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.“ప్రజల కష్టాలను పాలకులు గుర్తించాలి.. ఖాళీ అవుతున్న పేదవాడి జేబును కాదు, నిండుగా ఉండే అతని జీవితాన్ని కాపాడాలి” అని పుల్లయ్య పేర్కొన్నారు. పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజా ఆగ్రహాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జి. రామయ్య, టీయూసీఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె. శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. శిరోమణి, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ లక్ష్మి, పార్టీ నగర కార్యదర్శి పి. శోభ, నగర నాయకులు డి. చంద్, తిరపయ్య, దాసు నాగరాజు, సైదులు, రవి, ఉపేందర్, పీడీఎస్యూ నగర నాయకుడు టి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన

- పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి:

**మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**




**కల్లూరు, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై చైర్మన్ ఆరా తీశారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని సంబంధిత వారికి సూచించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందని చైర్మన్ మోహన్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, అప్పిరెడ్డి, నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, జంగం నరసింహారావు, రవికుమార్‌తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# దొంగ హామీలకు ముహూర్తం ఎప్పుడు..?

- కాంగ్రెస్ నమ్మకద్రోహంపై భగ్గుమన్న బిఆర్ఎస్
- ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కింది
- 58వ డివిజన్ ఇన్చార్జ్ ఆరెంపల వీరభద్రం ధ్వజం



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కోటి ఆశలతో ఓటేసిన ప్రజల కలలను కల్లలు చేస్తూ, నెరవేర్చని అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దగాకోరు పాలనపై బిఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది. ఎన్నికల వేళ ‘వంద రోజుల్లో నెరవేరుస్తాం‘ అని ఇచ్చిన 420 హామీలకు నేటికీ ముహూర్తం లభించకపోవడం ప్రజలను వంచించడమేనని బిఆర్ఎస్ పార్టీ మాజీ టౌన్ ఈసీ మెంబర్, 58వ డివిజన్ ఇన్చార్జ్ ఆరెంపల వీరభద్రం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు, ఖమ్మం నియోజకవర్గ జనహృదయ నేత, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారథ్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూ బుధవారం నిరసన కార్యక్రమం హోరెత్తింది.ఈ సందర్భంగా ఆరెంపల వీరభద్రం గళమెత్తుతూకష్టాల్లో ఉన్న సామాన్యుడిని, చదువుకునే ఆడపిల్లలను, ఊతకర్రపై ఆధారపడే దివ్యాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో వివరించారు. **ఆడబిడ్డల ఆశలపై నీళ్లు :** చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని, గృహిణులకు నెలకు రూ. 2,500 లబ్ధి చేకూరుస్తామని చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. దివ్యాంగులకు రూ. 6,000, వితంతువులకు రూ. 4,000 పెన్షన్ పెంచుతామని ఆశ చూపి, నేడు వారి కడుపు కొడుతున్నారు. **యువత భవిష్యత్తు అంధకారం :** లక్ష ఉద్యోగాల ఆశ చూపి, డిగ్రీ పూర్తి చేసిన యువతకు రూ. 3,500 భృతి ఇస్తామని నమ్మించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడిరోడ్డుపై నిలబెట్టింది. **సంక్షేమానికి మంగళహారతి :** ఉచిత కరెంట్ మాట దేవుడెరుగు... రైతుబంధు, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను పూర్తిగా తుంగలో తొక్కి పేదల నోటికాడి కూడును లాక్కున్నారు. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా అడుగు ముందుకు పడకపోవడంతో ప్రజలు ఆక్రోశంతో ఉన్నారని, ఈ దొంగ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 58వ డివిజన్ ముఖ్య నాయకులు మాదిరాజు శ్రీనివాస్, వేముల రవికుమార్, మాట్టే రఘు, తాళ్లూరి సోమయ్య, వివి చారి, ఇంజమ్ ప్రసాద్, సోమా నాగరాజు, జూపల్లి సందీప్ కుమార్, వెంకటాచారి, కూరపాటి విజయ, చింతమల్ల బాబురావు, గొడ్డెళ్ళ రాము తదితరులు పాల్గొని కాంగ్రెస్ తీరుపై నిరసన గళం విప్పారు.

# పేదల సేవలో ‘సేనాధిపతి‘ జన్మదినోత్సవం

**- ఖమ్మంలో ఘనంగా జనసేన వేడుకలు**

**- ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేళ వికలాంగుల కాలనీలో ఉచిత వైద్య శిబిరం...**

**- కేక్ కట్ చేసి అభిమానం చాటుకున్న పార్టీ శ్రేణులు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజాక్షేమమే పరమావధిగా అహర్నిశలు శ్రమిస్తున్న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా, మానవీయ కోణంలో నిర్వహించబడ్డాయి. నగరంలోని 57వ డివిజన్ వికలాంగుల కాలనీ వేదికగా జనసేన నాయకులు తుడుం ఉత్తమ రాజ్, శివరాత్రి రమణ కుమార్, దండుగుల నాగరాజుల నాయకత్వంలో ఈ వేడుకలు కన్నులపండువగా సాగాయి.ఈ వేడుకలకు మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన పార్టీ, ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవగా, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మిరియాల రామకృష్ణ ప్రత్యేకంగా పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు కలసి భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, తమ నాయకుని సేవా నిరతిని చాటుతూ స్థానిక పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య సేవలు అందించారు. అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగించిన ప్రత్యక్ష ప్రసారాన్ని (లైవ్) నాయకులు, వీరమహిళలు, యువత కలిసి ఉత్సాహంగా వీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ గడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణ నేలపై జనసేన పార్టీ పటిష్టమైన ప్రజాదరణతో బలోపేతమవుతోందని, రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ తన పూర్తి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ... ప్రజల తరఫున నిలబడే జనసేనను ఆదరించాలని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గడాల శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హసీనా, జిల్లా ముఖ్య నాయకులు మిరియాలు జగన్, బండారు రామకృష్ణ, బానోత్ దేవేందర్, తుమ్మపూడి గంగాధర్, అజమీరా బాలరాజు, కొప్పుల నిర్మల, విజయలక్ష్మి, హనుమత్, మౌనిక, పిట్టల కళ్యాణ్, పుల్లారావు, శీలం వంశీ, బానోత్ హరి, హనుమత్ సాయి, రవి కిషోర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో వీర మహిళలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# తాజ్ భాయ్ లేని లోటు తీరనిది

**- పార్టీకి, సమాజానికి విషాదం**

**- కన్నీటి సంద్రంలో కుటుంబం..**

**- ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే నిబద్ధత గల నాయకుడు తాజ్**

**- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**









**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించిన బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజ్ భాయ్ అకాల మరణం పార్టీకి మాత్రమే కాదు.. ఆయనను నమ్ముకున్న కుటుంబానికి, అభిమానులకు, స్నేహితులకు, సమాజానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిన్నటి వరకు అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరుగులు తీసిన తాజ్ భాయ్ ఇక లేరనే నిజాన్ని జీర్ణించుకోలేక కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజ్ భాయ్ సంస్మరణార్థం ఖమ్మం నగరంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సంతాప సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (ఆర్జేసీ) కృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు. తాజ్ భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ... తాజ్ భాయ్ పార్టీకి ఒక నిబద్ధత గల సైనికుడిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నిజమైన యోధుడిగా పనిచేశారని కొనియాడారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ, ఏ సమస్య వచ్చినా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం శ్రమించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు.

**ప్రతి కార్యకర్తకు అండగా నిలిచిన నాయకుడు**

పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించాలని తాజ్ భాయ్ ఎప్పుడూ కోరుకునేవారని తాతా మధుసూదన్ గుర్తు చేసుకున్నారు. పైరవీలకు తావులేకుండా నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు, నిఖార్సయిన నాయకులకు తగిన గుర్తింపు దక్కాలన్నది ఆయన ఆకాంక్ష అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ కేడర్‌కు న్యాయం చేయడమే తాజ్ భాయ్‌కు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**కుటుంబం ఒంటరిది కాదు.. పార్టీ అండగా ఉంటుంది**

అకాల మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయి శోకసముద్రంలో ఉన్న తాజ్ భాయ్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ భరోసా ఇచ్చారు. పార్టీ అధిష్ఠానం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి కుటుంబానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. "ఒక వ్యక్తి మరణం ఒక కుటుంబానికే కాదు.. అతనితో అనుబంధం పెంచుకున్న ఎన్నో హృదయాలకు తీరని శూన్యాన్ని మిగులుస్తుంది" అని పేర్కొంటూ, తాజ్ భాయ్ కుటుంబ సభ్యులు ఈ విషాదం నుంచి ధైర్యంగా బయటపడాలని ఆకాంక్షించారు. కన్నీళ్లతో నివాళులర్పించడం కంటే, ఆయన మంచితనం, సేవాభావం, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అవుతుందని అన్నారు.

**ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు :** ప్రజా జీవితంలో నిరంతరం పరుగులు తీసే నాయకులు, కార్యకర్తలు కుటుంబాలను, వ్యక్తిగత అవసరాలను పక్కన పెట్టి సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతుంటారని, అయితే తమ ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయరాదని తాతా మధుసూదన్ సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. తాజ్ భాయ్ భౌతికంగా దూరమైనా.. ఆయన చూపిన సేవా మార్గం, పలికిన ఆప్యాయ పలకరింపు, ప్రజల కోసం చేసిన పోరాటం ఆయనను తెలిసిన ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు భావోద్వేగంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, అయ్యప్పరెడ్డి జ్యోతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బిరెడ్డి నాగచంద్రారెడ్డి, మెంతుల శ్రీశైలం, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, నాయకులు బిచ్చాల తిరుమలరావు, మహమ్మద్ రఫీ, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తాజ్ భాయ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

---

# ప్రపంచకప్ కోసం రోహిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరం



**కోహ్లీ ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్, అల్టిమేట్ ఫినిషర్**

**దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్**

భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం" అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు.

ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. "ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది" అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. "ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు" అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు. 314 వన్డేల్లో 54 సెంచరీలతో దాదాపు 15 వేల పరుగులు చేసిన కోహ్లీ గణాంకాలే అతని సత్తాను తెలియజేస్తాయని అన్నాడు.

# టాస్ వేయడానికే రోజంతా పడుతుంది



**● పాక్‌ను ట్రోల్ చేసిన పీటర్సన్!**

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా 2 మ్యాచ్‌లు ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. మూడో టెస్టుకు ముందే మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘాలతో సహా ఏడుగురు ఆటగాళ్లను స్వదేశానికి పంపివేస్తూ పీసీబీ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్లను ఇంటికి పంపి వారి స్థానంలో ఐదుగురు అరంగేట్రం చేయని కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు, మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ పరిణామాలపై ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ తనదైన శైలిలో స్పందించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌పై హాస్యభరితమైన కామెంట్లు చేశారు. "ప్రతి మ్యాచ్‌కి ముందు జరిగే విలేకరుల సమావేశంలో జట్లలో జరిగిన మార్పుల గురించి వ్యాఖ్యాతలు కెప్టెన్లను అడుగుతారు. ఇప్పుడు నా ఫ్రెండ్ బాబర్‌కు అది చాలా సుదీర్ఘమైన సమావేశం కానుంది. ఈ లెక్కన టాస్ వేసే ఘట్టం మ్యాచ్‌కి ఒక రోజు ముందే ప్రారంభించాలేమో" అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా తన సొంత క్రికెట్ బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. "క్రికెట్ చరిత్రలో సిరీస్ మధ్యలో ఒక జట్టు ఇలా ఏడుగురు ఆటగాళ్లను, కోచ్‌లను మార్చడం నేను ఎప్పుడూ చూడలేదు. పాకిస్థాన్ నిజంగా ఒక కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది.

ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లా ఉంది.. సీజన్ మధ్యలోనే మేనేజర్‌ను తీసేసినట్లు చేస్తున్నారు. మరో పది రోజులు ఆగి సిరీస్ ముగిసాక ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది" అని రమీజ్ రజా పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టుకు ముందు పాక్ జట్టులో మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, అరాఫత్ మిన్హాస్, ఇమ్రాన్ రంధావా వంటి ఐదుగురు అన్ క్యాప్డ్ ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరికి తోడు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను తొలగించి వారి స్థానంలో మైక్ హెస్సన్, యాష్లే నాఫ్కేలను నియమించారు. ఎన్నో వివాదాలు, ట్రోల్స్ మధ్య సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్ వేదికగా జరగనున్న ఆఖరి టెస్టులో బాబర్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.




## సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు




బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో నమోదైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం, దిశా సాలియాన్ అనుమానాస్పద మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే... జూన్ 2020లో ముంబైలోని మలాడ్ ప్రాంతంలో ఉన్న 14వ అంతస్తు భవనం నుంచి కిందపడి దిశా సాలియాన్ మృతి చెందారు. ఆమెది ఆత్మహత్య అని మొదట్లో పోలీసులు పేర్కొన్నప్పటికీ... ఆ తర్వాత తీవ్ర అనుమానాలు, రాజకీయ ఆరోపణలు వ్యక్తమయ్యాయి. మూడేళ్లకు పైగా కేవలం యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ ప్రాతిపదికన మాత్రమే దర్యాప్తును కొనసాగించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపి నిజాన్ని బయటకు తీసేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్రంగా విచారించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.

గతంలో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరేపై దిశా తండ్రి సతీశ్ సాలియాన్ ఆరోపణలు చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరగా... సరైన ఆధారాలు లేకుండా ఎవరినీ నిందితులుగా పేర్కొనలేమని, అయితే పారదర్శక దర్యాప్తు అత్యవసరమని కోర్టు పేర్కొంది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణానికి కొన్ని రోజుల ముందే ఈ ఘటన జరగడంతో, సీబీఐ విచారణ నిర్ణయం బాలీవుడ్ తో పాటు దేశవ్యాప్తంగా మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.


# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళ నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా
టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.




# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల




సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

---------

# పరికిణీలో ఆకట్టుకుంటున్న కయాదూ లోహర్!


ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకవైపు గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమా ప్రమోషన్స్ కూడా ఇదే ఇంస్టాగ్రామ్ ద్వారా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూ.. మరొకవైపు ఇలా గ్లామర్ తో కూడా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.. అలాంటి వారిలో కయాదు లోహర్ కూడా ఒకరు. 4 అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. నేడు సాంప్రదాయంగా లంగా వోణీలో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ తో డిజైన్ చేసిన ఈ లంగా వోణీలో అమ్మడి అందం రెట్టింపు అవుతోందని చెప్పవచ్చు. జడ దువ్వుకొని కింద రిబ్బన్ కట్టుకొని చాలా అందంగా కనిపించింది కయాదు లోహర్. పాలమీగడ లాంటి మేని ఛాయతో మైమరిపింప చేసింది. ముఖ్యంగా ఒకవైపు ఈమె నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా అందంగా తయారయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం ది ప్యారడైజ్. ఇదివరకే వీరి కాంబినేషన్లో దసరా సినిమా వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక అందుకే మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో సినిమా ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో వస్తున్న ది ప్యారడైజ్ మూవీ నుండి విడుదల చేసిన ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. పైగా సినిమా నుండి విడుదల చేసిన పాటలు కూడా యూట్యూబ్లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అలాంటి చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్గా అవకాశం అందుకుంది.





# కుటుంబానికి ఇచ్చే ప్రేమే ప్రజలకు పంచుతున్నాడు..

## నిండు నూరేళ్లు వర్ధిల్లు పవన్: చిరంజీవి



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన తమ్ముడు కుటుంబం పట్ల చూపించే ప్రేమాభిమానాలనే, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా చూపిస్తాడని చిరంజీవి కొనియాడారు. ప్రేమ, విశ్వసనీయత, సంకల్పం, బాధ్యత వంటి గుణాలున్న వ్యక్తి పవన్ అని ప్రశంసించారు.

ప్రజలకు మేలు చేయాలనే తపన పవన్‌లో ప్రతిక్షణం కనిపిస్తుందని, ఈ లక్షణాలను తాను చిన్నప్పటి నుంచి గమనిస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. ఏ పని చేపట్టినా అందులో పూర్తిగా నిమగ్నమై, ఎంతో మందికి మేలు చేయాలనే తపనతో ప్రతి అడుగు వేస్తాడని వివరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ పనితీరుపై చిరంజీవి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.

గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అంకితభావంతో పనిచేస్తున్నాడని తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ పాలనలో పవన్ తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్న తీరును చూసి గర్వపడుతున్నానని అన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, మారుమూల ప్రాంతాలకు సైతం అభివృద్ధిని తీసుకెళ్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని చిరంజీవి తన సందేశంలో పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు కేవలం ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నాడని అన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తాడు కల్యాణ్ బాబు" అని చిరంజీవి ఆప్యాయంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలుగు ప్రజలందరూ మెచ్చుకునే నాయకుడిగా తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తన తమ్ముడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని, మరింత శక్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని తమ ఇలవేల్పు అయిన ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నట్లు చిరంజీవి తన సందేశాన్ని ముగించారు. అన్నయ్యగా చిరంజీవి చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.